## కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావుకు జోహార్లు



సిపిఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావుకు జోహార్లు.

కామ్రేడ్ చల్లపల్లి శ్రీనివాసరావుగారు తన 94వ ఏట 26-8-2020న అనారోగ్యంతో అంతిమశ్వాస విడిచారు. సుదీర్ఘకాలం దివితాలూకాలో అనేక ప్రజా ఉద్యమాలలో కలగలిసి ఆయన జీవితం సాగింది. దివితాలూకా వుప్పెన సమయంలో నిర్వహించిన పాత్ర మరువలేనిది. ఆయన హైదరాబాద్ కుట్రకేసులో ముద్దాయిగా వున్నారు. విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా గుర్తింపు పొంది, చివరివరకూ విప్లవ పతాకం నీడలో నిలిచి పరిపూర్ణమైన జీవితం గడిపి మరణించిన కామ్రేడ్ సి.ఎస్.కు విప్లవ జోహార్లు తెలియజేస్తూ ఆయన కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సంతాపాలను తెలియజేస్తున్నాము.

**యస్.ఝాన్సీ**

**26-08-2020**

**సిపిఐ(ఎం-ఎల్)**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి**

## కామ్రేడ్ సున్నం రాజయ్యకు జోహార్లు

**భద్రాచలం** నియోజకవర్గం నుంచి మూడు సార్లు గెలిచి ఆదివాసుల ప్రజల సమస్యలపై ఎన్నో వేదికలపై గళమెత్తిన సున్నం రాజయ్యగారు ఆగస్టు 4వ తేదీన మరణించారన్న వార్త విని ఏజెన్సీ గిరిజన సంఘం, రైతుకూలీసంఘం (ఆంధ్రప్రదేశ్) తరపున మా జోహార్లు తెలియజేస్తున్నాము.

కామ్రేడ్ రాజయ్యగారు నిరాడంబరంగా ఉండటం ప్రజా ఉద్యమ కార్యకర్తలకు ఆదర్శం. గిరిజన ప్రజానీకంపై దాడులు పెరుగుతూన్న ఈ సమయంలో ఆయన మరణం ఒక లోటు.

సున్నం రాజయ్యగారికి జోహార్లు.

**ఇల్లా రామిరెడ్డి,** రైతుకూలీ సంఘం(ఆం.ప్ర.), రాష్ట్ర ఉపాధ్యక్షులు, **అధ్యక్షులు, ఏజెన్సీ గిరిజన సంఘం, కొండమొదలు.**

**ఎమ్మెస్ నాగరాజు,** రాష్ట్ర కార్యదర్శి, **రైతుకూలీ సంఘం(ఆం.ప్ర.)**

## కామ్రేడ్ వంగపండు ప్రసాదరావుకు జోహార్లు

**ఆదివాసులు,** దళితులు, పీడిత ప్రజల సమస్యలపై ఎన్నో అద్భుతమైన పాటలు రాసిన ప్రజాకవి వంగపండు. ఆయన రచించిన భూ బాగోతం ఎన్నోసార్లు ప్రదర్శించబడి గొప్ప ఉత్తేజాన్ని అందించింది. ప్రజా కళాకారులందరికీ వంగపండు పాటలు సుపరిచితాలు. రైతు కూలీల జీవన సమస్యలపై ఎంతో ఉత్తమమైన సాహిత్యం అందించిన వంగపండు ఆగస్టు 4వ తేదీన మరణించారు. కా॥ వంగపండు మృతి పట్ల రైతుకూలీ సంఘం(ఆంధ్రప్రదేశ్) జోహార్లు చెబుతోంది.

**యస్. ఝాన్సీ,**
**అధ్యక్షులు, రైతుకూలీ సంఘం(ఆం.ప్ర.)**

**డి. వర్మ**
**సహాయకార్యదర్శి, రైతుకూలీ సంఘం(ఆం.ప్ర.)**

## కామ్రేడ్ దేగల దానమ్మకు జోహార్లు

**పల్నాటి** ప్రాంత రైతు కూలీ, మహిళా ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ దేగల దానమ్మ 5-8-2020న అనారోగ్యంతో అంతిమ శ్వాస విడిచారు. రెంటచింతల ప్రాంతాల్లో జరిగిన అనేక భూ పోరాటాలలో కామ్రేడ్ దానమ్మది సమరశీల పాత్ర. రెంటచింతల ప్రాంతంలో ఇళ్ల స్థలాల కోసం జరిగిన ఆందోళనలో ఆమె చురుకైన నాయకత్వ పాత్ర నిర్వహించారు. సమస్యల సాధన కోసం పోరాడటమే కాక సాధించుకున్న విజయాలను నిలబెట్టుకోవడం కోసం ఆమె తీవ్రంగా శ్రమించారు. సాధించుకున్న విజయాలను వమ్ము చేసేందుకు సంస్థ లోపల, బయట జరిగిన అనేక విచ్ఛిన్న చర్యలను ఎదుర్కొని నిలిచారు. ఐదవ తేదీన జరిగిన ఆమె అంత్యక్రియల సందర్భంగా జరిగిన సంస్మరణ కార్యక్రమంలో రైతుకూలీసంఘం జిల్లా నాయకులు పాల్గొని కామ్రేడ్ దానమ్మకి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఉల్లిగడ్డల నాగేశ్వరరావు**

**రైతుకూలీసంఘం(ఆం.ప్ర.)**